కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
అకాలపు మైనఆయుర్వేదమందు. సర్వరోగములను నివారించుటకు, స్వస్థతి చేకూర్చుటకు దక్కనిటానికి. నరముల బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, వగైరా రోగములకు బాగా పనిచేస్తున్నది
కవిరాజ్
ఎన్.ఎన్.సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లోయర్ చిట్ పూర్ రోడ్, కలకత్తా-1

ఆంధ్రపత్రిక

300864

RESEARCH CHEMICAL LABORATORIES · MADRAS-4 · BANGALORE-3
ఐరిస్ నీరాలు ఫౌన్ టెన్ కలములకు దాల వంచివి.
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగళూరు-3.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 71 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 11-6-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

కొందరు కార్యవర్గ సభ్యుల రాజీనామాలపట్లు రంగారెడ్డి విచారం

డిగాలీ అమెరికాకు సుముఖమేనా?

ఐసెన్‌హోవర్ అంటేఅయిష్టం: యుద్ధకాలపు అనుభవాలు

న్యూయార్క్, జూన్ 10: ఫ్రెంచిప్రధాని జనరల్ షార్లెస్ డిగాలీకి అమెరికా అంటే ఇష్టమో అయిష్టమో తెలియదుగానీ శ్రీ ఐసెన్‌హోవర్ అంటేమాత్రం అయిష్టమని యుద్ధకాలపు అనుభవాలమూలంగా తేల్తున్నది.

జనరల్ డిగాలీకి వాస్తవఅధికారం ఏమీలేదనీ, సైన్యాన్ని తనచేతిలో ఉంచుకున్న జనరల్ నాసుదే అసలు అధికారమనీ, డిగాలీపట్టి కీలుబొమ్మ అనీ ఇక్కడ ఒకవర్గం ప్రముఖంగా వ్యాఖ్యానించింది.

పైగాడిగాలీ అమెరికాకు విముఖుడు కాకపోయినా రష్యాపట్ల మొజ్జాగా మరో 'వాఫర్'గా తయారు అయ్యేవనికూడా ప్రచారం లోకి వస్తున్నది.

ఇన్ని కారణాలు కారణం ఈక్రింది విధంగా: ఫ్రెంచి సైన్యం ఇదివరలో అప్రతిష్ట పాలైనది. పారా యుద్ధంలో నిపుణుడైన మాసుకు ఈ అప్రతిష్ఠ ఎంతో కలిగివున్నది. డిగాలీఅధికారం చేపట్టగానే 'మాసు' ఆపదనిని తప్పించాడు.

అయితే అప్పుడు ఖరీదైన మాయజ్ జనరల్ మాసు, పదవీచ్యుతుడైనాడు. గతంలో యుద్ధాలలోను, ఆతర్వాత ఇండోచైనా, మొరాకో, లెబనాన్‌లలో పంథించిన ప్రతిష్ఠను చెరిపివేసుకోవాలని మాసు తాపత్రయపడ్డాడు. కానీ అమెరికా అధ్యక్షుడు, ఫ్రెంచి పార్లమెంట్ ఛీన్నీ ఆపివేయించారు. మాసు ఆజాటినుంచి ఐసెన్‌హోవర్‌కు అంతర్జాతీయ వ్యతిరేకి అయినాడు. పైగా యుద్ధంలో ఉత్తర ఆఫ్రికాలో ఫ్రెంచి సైనిక వాయుకులు అమెరికా సైనిక వాయుకులు తీవ్రంగా ఘర్షణ పడ్డారు. ఓరాన్‌వద్ద ఒక ఫ్రెంచి బాంబును అమెరికను, ఒక అమెరికన్ బాంబును ఫ్రెంచివారూ కాల్చివేసారు. ఆ కీచులాటను ఫ్రెంచి సైనిక వాయుకులు మరిచేపోలేదు.

డిగాలీ అధికారంలోకి వచ్చేసరికి సహజరీత్యా అమెరికా వాయుకులకు శత్రువు అవుతున్నది.

యుద్ధంలోజల్లో డిగాలీకి చెప్పకుండానే బ్రిటిష్ అమెరికాలు తమ సేనలను ఉత్తర ఆఫ్రికాలో దించాయి. డిగాలీ లండన్‌లో దాదాపు ఒక ఖైదీగా ఉండిపోవలసివచ్చింది. పైగా డిగాలీ రాజ్యాన్ని మిత్రుడు అని చర్చిల్ చుట్టబట్టాడు.

ఇటీవల ఒక ఏడాదినుంచీ, ఫ్రెంచి రాజకీయాలు మరీ ఆ నివేదికం కాపాగానే, పారిస్‌లోని రష్యా రాయబారి డిగాలీని మంచిచేసుకోవడం మొదలు పెట్టాడు.

డిగాలీ అమెరికాకు విముఖుడు కాక పోవచ్చు-సుముఖుడూ కాడు. ఫ్రాన్సు బలీయం కావడానికి, రష్యాను మంచి చేసుకోవచ్చునికూడా అమెరికా వాయుకులకు భయంగాఉంది.

హైదరాబాదులో కలరా: 6 గురి మృతి

హైదరాబాదు, జూన్ 9: నగరంలో గతినెల 25 వ తేదినుంచీ ఇంతవరకు కలరావ్యాధివల్ల ఆరుగురు మరణించారు. బాధపడుతున్న 109 మందిని ఆస్పత్రిలో చేర్చారు.

నగరపాలక సంఘం ప్రజలకు విరివిగా కలరా నిరోధకటీకాలు వేయించటానికి నిర్ణయించినది. నగరంలోని 28 వార్డులలోను ప్రత్యేకంగా టీకాలు వేసే కేంద్రాలను ఏర్పాటుచేసారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం

అధిష్ఠానవర్గ వైఖరి

న్యూఢిల్లీ, జూన్ 9: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘం కార్య నిర్వాహక వర్గంనించి నలుగురు రాజీనామా చేసిన వార్తపై కాంగ్రెసు అధిష్ఠానవర్గం నేడేమీ వ్యాఖ్యానం చెయ్యలేదు. ఈ రాజీనామాల వివరాలింకా అధిష్ఠాన వర్గానికి చేరకపోవడం వల్ల నేడధిష్ఠానవర్గం ఈవిషయంలో మౌనం వహించడానికి కారణం.

అయితే, కాంగ్రెస్ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు స్వయంగా పరిశీలిస్తున్నారనీ, అందుచేత కాంగ్రెసు అధ్యక్షుని సలహాతీసుకోకుండా ఈ నలుగురు ఈ విధంగా రాజీనామాలు పెట్టడం విచారకరమనీ, కాంగ్రెసు అధిష్ఠాన వర్గం పన్నిహితవర్గాలు అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు తమ పంచార కార్యక్రమం ముగించుకుని తిరిగివచ్చిన తరవాతే, జూన్ 18 వ తేదీని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఈ రాజీనామాలు వ్యవహారం పరిశీలిస్తారు.

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు అధ్యర్థుల ఎన్నికవిషయంలో కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ సంఘం లేదోక ఇప్పాగోషి సమావేశం జరుపుతారు.

నవాబ్ అలియావర్‌జంగ్

బెల్గ్రేడ్, జూన్ 9: యుగోస్లావియాలో భారత రాయబారిగా నియమితులైన నవాబ్ అలియావర్ జంగ్ నేడు తమ అధికార పత్రాలను అధ్యక్షుడు టిటోకు సమర్పించారు.

కేంద్ర ఉద్యోగులలో కొందరి పింఛన్ల హెచ్చింపు

భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 9: పింఛను పద్ధతిలో 1952 జూలై 15 కు పూర్వం ఉద్యోగాలనుంచి విరమించిన కొన్ని రకాల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పింఛన్లలో తాత్కాలికంగా చేసిన హెచ్చింపును ఇంకా ఎక్కువ చెయ్యాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పుడు చేయదలచిన హెచ్చింపులు ఇట్లా ఉంటవి. నెలకు రు 50 దాకా పింఛను వచ్చేవారికి అదనంగా తాత్కాలికంగా నెలకు రు 10. నెలకు రు 50 కంటే ఎక్కువ కు 100 లోపు పింఛను వచ్చేవారికి తాత్కాలికంగా అదనంగా రు 12-50.

1958 ఏప్రిల్ మొదటి తేదీ నుంచి ఈ అదనపు పింఛను అమలులోకి వస్తుంది. మళ్ళీ ఉత్తరువులు జారీఅయ్యేదాకా ఈపద్ధతి అమలులో వుంటుందని భారతప్రభుత్వ ఆర్థికశాఖ నేడు చేసిన ప్రకటనలో ఉన్నది.

గాడ్గిల్ సంఘం సిఫార్సుల ప్రకారం 1952 జూలై 15 వ గానీ, ఆ తరువాతగానీ ఉద్యోగాలనుంచి విరమించిన కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యంలో సగంకూడా-పింఛను మదింపు సందర్భంలో లెఖ్ఖలోకి తీసుకుని—తదనుగుణంగా 1953 లో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. అందువల్ల పైన వివరించిన రకాల ఉద్యోగుల పింఛనను ఎక్కువ చేయవలసివచ్చింది. అయితే కరువుభత్యంలోసగం మొత్తాన్ని కరువు వేతనంగా పరిగణించే పద్ధతిని 1952 జూలై 15 వ తేదికి పూర్వం ఉద్యోగాలనుంచి విరమించిన కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపచెయ్యలేదు. అటువంటి ఉద్యోగులకు ఈకింది పద్ధతులలో అదనంగా తాత్కాలికంగా పింఛను ఇస్తున్నారు:

పింఛను మొత్తం	తాత్కాలికంగా అదనంగా ఇచ్చేది
నెలకు రు 20కి మించని ఉద్యోగులకు	నెలకు రు. 4
నెలకు రు 20 కి పైనా రు 60 కి లోపు ఉద్యోగులకు	నెలకు రు. 5
నెలకు రు 60 కి పైనా రు 100 కి లోపు ఉద్యోగులకు	నెలకు రు. 6
నెలకు రు 100 కి పైనా రు 106 కి లోపు పింఛను వచ్చే ఉద్యోగులకు	మొత్తం నెలకు రు 106 వచ్చేటు.

బ్రిటిష్ సహకార సంస్థలతో జయప్రకాశ్ చర్చలు

లండన్, జూన్ 9: శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈనేల అంతా బ్రిటిషు సహకార సంస్థల నాయకులతో చర్చలు సాగించారు. వీరితో సాగించే చర్చలలో ఆయన సర్వోదయ సిద్ధాంతాలను గురించి సంప్రతింపగలరని తెలుస్తున్నది. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గౌరవార్థం బ్రిటిషు సహకార సంస్థలు నేడొకవిందు ఏర్పాటుచేశాయి.

తన హృదయపూర్వక కృషిని అర్థంచేసుకోవలసినదిగా విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10: "ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంనుంచీ, శాసనసభా కాంగ్రెసు కార్యవర్గంనుంచీ శ్రీయుతులు చంద్రమౌళి, చెన్నారెడ్డి ప్రభృతులు రాజీనామా చెయ్యాలని నిర్ణయించినందుకు విచారపడుతున్నాను. వారు పొరపాట్లు చెయ్యకుండా ఉండాలని నా కోరిక. వారి సహకారం సముపార్జించడానికి హృదయపూర్వకంగా నేను చేసిన కృషిని కాంగ్రెసు వాదులందరూ అర్థంచేసుకుంటారని అనుకొంటున్నాను. గుఱ్ఱాన్ని నీళ్ళతొట్టి దగ్గరికి తీసుకువెళ్ళగలమేగానీ, నీళ్ళు తాగించలేముగదా? తమ నిర్ణయాన్ని వారు మళ్ళీ పరిశీలించి, పొరపాటును గ్రహిస్తారని అనుకొంటున్నాను" అని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

శాసనసభ్యనియోజకవర్గంనుంచిరాష్ట్ర ఎగువసభకు కాంగ్రెసుఅభ్యర్థులజాబితా తుదినిర్ణయం సందర్భంలో ఢిల్లీ కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో సమాలోచనలు జరిపి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంనుంచీ, శాసనసభా కాంగ్రెసు కార్యవర్గంనుంచీ శ్రీయుతులు చంద్రమౌళి, చెన్నారెడ్డి ప్రభృతులు రాజీనామా చెయ్యాలని చేసుకున్న నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ పిడతల రంగారెడ్డి పైవిధంగా చెప్పారు.

రాష్ట్ర శాసనసభనుంచి ఎగువసభకు పోటీచేయవలసిన కాంగ్రెసు అభ్యర్థులలో ఇద్దరు మహిళలకు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం ఇదివరకే అభ్యర్థిత్వం ఇచ్చింది. తెలంగాణానుంచి, ఒక మహిళకూ, ఆంధ్రప్రాంతంనుంచి మరొక మహిళకూ అభ్యర్థిత్వం ఇచ్చారు. వారుకాక ఇంకా ఇద్దరు మహిళలకు ఎగువసభ అభ్యర్థిత్వం ఇవ్వవలసినదిగా కేంద్ర కాంగ్రెసు ఎన్నికలసంఘం కోరిందని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

దళితోపసంహారంచేసి, దళితసేవలో పాల్గొంటున్న ఆంధ్ర జిల్లాలలోని ఇద్దరు మహిళలకు ఇప్పుడు ఈ రెండు అభ్యర్థిత్వాలనూ ఇస్తారు. ఇదివరకు ఇద్దరు ముస్లిమ్‌లకు అభ్యర్థిత్వం ఇచ్చారు. ఇప్పుడు ఇంకొక ముస్లిమ్‌కు కూడా ఎగువసభ కాంగ్రెసు అభ్యర్థిత్వం ఇస్తామని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు సూచించారు. వెనుకపడిన తరగతులకు చెందిన ఇద్దరు అభ్యర్థులకు రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల సంఘం అభ్యర్థిత్వం ఇచ్చింది. వారు కాక ఇంకొక వెనుకపడిన తరగతుల అభ్యర్థికి కూడా ఎగువసభ కాంగ్రెసు అభ్యర్థిత్వం ఇస్తామని శ్రీ రంగారెడ్డి చెప్పారు. ఎగువసభకు రాష్ట్ర శాసనసభనుంచి పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థులలో మొత్తం నలుగురు మహిళలూ, ముగ్గురు ముస్లిమ్‌లూ, ముగ్గురు వెనుకపడిన తరగతుల అభ్యర్థులూ ఉంటారు.

తూర్పుపాకిస్తాన్‌లో ముఖ్యమంత్రి బర్తరఫ్

అప్పీలు కొట్టివేత

ఢాక్కా, జూన్ 9: తూర్పు పాకిస్తానులో తాత్కాలిక గవర్నరుగా వ్యవహరించిన శ్రీ హమీదాలీ తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి పదవినుంచి, తనను బర్తరఫ్ చెయ్యడం అక్రమమని శ్రీ అబూహుసేన్ సర్కార్ పెట్టిన రిట్ దరఖాస్తును ఢాక్కా హైకోర్టు డివిజను బెంచి నేడు త్రోసివేశారు.

సరిహద్దువివాదాలచర్చకు కార్యదర్శుల సమావేశం

పాకిస్తాన్ ప్రతిపాదన

కరాచీ, జూన్, 9: ఉభయదేశాలమధ్యగల సరిహద్దు వివాదాలను పరిశీలించేందుకు కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వానికి పాకిస్తాన్ సూచించిందని విదేశాంగశాఖ సన్నిహితులద్వారా తెలుస్తోంది.

ఈవివాదాలను సంప్రదింపులద్వారా పరిష్కారం చేసికోవాలని ఈ ముప్పు భారతదేశం చేసిన సూచనకు సమాధానంగా పాకిస్తాన్ పై ప్రతిపాదన చేసిందని తెలుస్తోంది. ఉభయదేశాల విదేశాంగశాఖల కార్యదర్శులు కరాచీలో సమావేశమై, సరిహద్దు వివాదాలను చర్చించాలని పాకిస్తాన్ ప్రభుత్వం అభిలషిస్తోందని ఈ వర్గాలద్వారా తెలిసింది. ఏతే ఈసమావేశం జరగవలసిన తేదీ, ఇతరవివరాలు ఇంకా నిర్ణయం కాలేదన్నారు.

పంజాబ్ సరిహద్దులో పాకిస్తాన్ సాయుధ పోలీసులు కాల్పులుజరిపి, ఏడుగురిని చంపినవిషయమై అధికారిక తెలియజేస్తూ, ఈ వివాదాలు హింసాత్మకంగా కాక, సంప్రదింపులద్వారా ఏర్పాయిలో సైనికపరి-పరిష్కారం కావాలని ఈనెల 9వ తేదీన భారత దేశం సూచించింది. ఈ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయాలన్న తన యాన్ని పాకిస్తాన్ ప్రధాని తన ఉదయమే తీసికొన్నారు.

ఉద్యోగుల వినతి పత్రాల నకళ్లు

సరాసరి మంత్రులకు పంపుకునే అవకాశం

హైదరాబాదు, జూన్ 9: ఇకమీదట రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, పై అధికారులకు పంపుకునే వినతి పత్రాల నకళ్ళను సరాసరి మంత్రులకు కూడా పంపుకు వేసుకుని పిలుగా సేవానిబంధనలను సవరిస్తూ ప్రభుత్వం ఈనేల ఒక ప్రకటన చేసింది.

ప్రస్తుతం అమలులో ఉన్న సేవా నిబంధనలను బట్టి పై అధికారులకు వినతిపత్రాలను పంపుకున్న ఉద్యోగి, మంత్రులకు ముందుగా వాటినకళ్ళను పంపి ఇచ్చింది పెటటంతిగదు. ఇప్పుడు చేసిన సవరణవల్ల ఉద్యోగులు అయా శాఖల మంత్రులకు వినతి పత్రాల నకళ్లను సరాసరి పంపుకోవటానికి అభ్యంతరం ఉండదు. అయితేవీరు చట్ట సమ్మతమైన అవకాశాల నన్నింటినీ పూర్తిగా వినియోగించుకున్న తరువాత మంత్రులకు వినతి పత్రాల నకళ్లను సరాసరి పంపుకోవలసి ఉంటుంది.

వాతావరణం సూచన

మద్రాసు, జూన్ 10: తెలంగాణాలో జల్లులు పడాయి. అత్యధికోష్ణం ఖమ్మంలో 46° ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లోను మద్రాసులోను మైనూరులోను స్థానికంగా రేపు పాయంకాలంలోగా కొద్ది వానలు కురవవచ్చు.

పాక్ సైన్యంలో క్రమశిక్షణ

పాక్ అధ్యక్షుని ఆర్డినెన్సు

కరాచీ, జూన్ 9: పాక్ సైన్యంలో క్రమశిక్షణకు, విధేయతకు భంగం కలిగించేవారికి రెండేళ్ళవరకు, కఠినశిక్షగాని, జరిమానా గాని ఈ రెండుగాని విధిస్తూ పాకిస్తాన్ అధ్యక్షులు శ్రీ ఇస్కందర్ మీర్జా నేడొక ఆర్డినెన్సు జారీ చేశారు.

ఇటీవల రాజకీయ సమావేశాలలో పాక్ సైన్యంలో ఉద్రిక్తతకు ప్రేరేపించే ఉపన్యాసాలు చెయ్యడం ఎక్కువయినదనీ ఈ విషయంలో కరపత్రాలుగాని, ప్రకటనలుగాని పాక్ సైన్యంలో ఉద్రిక్తస్థితి రేకెత్తించే మరి ఏ ఇతర సాధనాలుగాని ఉపయోగించేవారికి పై శిక్షలు విధింపబడగలవనీ, ఈ ఆర్డినెన్సు జారీచేస్తూ పాకిస్తాన్ న్యాయశాఖ నేడొక ప్రకటనలోతెలిపారు.

ఆంధ్ర ఆర్థికమంత్రి

మద్రాసు, జూన్ 10: ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కొసుబ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడికి వచ్చారు. జూన్ 13 వరకూ ఉంటారు.

అమెరికా అణ్వస్త్ర పరీక్షలపై రష్యా విమర్శ

భౌగోళికపరిపత్తు కార్యక్రమాలను నిలిపివేయవలసినట్లు వెల్లడి

న్యూయార్క్, జూన్ 9: అమెరికా జరిపిన అణ్వస్త్ర పరీక్షల ఫలితంగా మార్షల్ దీవులకు పశ్చిమంగా అణురజం వర్షంగా పడుతోందనీ, అందువల్ల తమ శాస్త్రజ్ఞులు జరుపుతున్న అంతర్జాతీయ భౌగోళిక పరిపత్తు కార్యక్రమాలను నిలిపివేయవలసి వచ్చిందనీ సమితి ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో సోవియెట్ ప్రతినిధి ఇవాన్ లొబనోవ్ వెల్లడించారు.

ఈప్రాంతంలో అణురజం అమితంగా పడుతున్నందున దీనిని భరించలేక పోతున్నారనీ, శాస్త్రజ్ఞుల, ఇతరుల ఆరోగ్యందృష్ట్యా ఈ ప్రాంతంలో జరుపుతున్న పరిశోధనలను ఆపుచేయవలసివచ్చిందనీ ఆయన తెలిపారు.

పసిఫిక్ మహాసముద్రంలో ధర్మకర్తృత్వసంఘానికి చెందిన అనేకదీవులు అమెరికాపాలనలో ఉన్నాయనీ, ఈ దీవులలో అణ్వస్త్ర పరీక్షలను జరపడం సముచితంకాదనీ ఆయన అన్నారు. ఈదీవులపరిపాలనను హేచ్చరించడానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయనకోరారు.

రేడియోధార్మికతేజస్సుల కలిగే ప్రమాదాలనుగురించి 15 దేశాలశాస్త్రజ్ఞులు ఇక్కడ చర్చిస్తున్నారు. వీరు ఏకగ్రీవ నివేదికను రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు.

కృష్చేవ్‌కు ఐక్ క్రొత్తలేఖ

వాషింగ్టన్, జూన్ 9: అణ్వస్త్ర పరీక్షలనిషేధపర్యవేక్షణనుగురించి నిపుణులు పరిశీలించాలనే విషయమై సోవియట్ ప్రధాని శ్రీ కృష్చేవ్‌కు అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడొక క్రొత్త ఉత్తరం వ్రాశారనీ, దానిలోని వివరాలను రేపు ప్రకటిస్తారనీ అధ్యక్షుని కార్యదర్శి హాగర్టీ తెలిపాడు. అట్లాంటిక్ కూటమిరాజ్యాలతో సంప్రదించిన అనంతరమే ఈ ఉత్తరం వ్రాశారు.

ఆరోగ్యపథకాల శిక్షణపొందే ఇంజనీర్లకు సహాయం

న్యూఢిల్లీ, జూన్ 9: ప్రజారోగ్య ఇంజనీరింగ్‌లో శిక్షణ పొందే ఇంజనీర్లకూ, సహాయ ఉద్యోగులకూ ఉపకార వేతనాలూ, ఋసుం, ఇతర ఖర్చులను ఇవ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

పట్టణాలలోనూ, గ్రామాలలోనూ మంచినీటిసరఫరా, పారిశుద్ధ్య సౌకర్యాల అభివృద్ధి పథకాలను ఇప్పటికంటే బాగా అమలు జరిపించడానికి పీలుగా కేంద్ర ప్రభుత్వం ఇట్లా నిర్ణయించింది.

1958-59 లో అఖిల భారత పారిశుద్ధ్య, ప్రజారోగ్య పథకాల శిక్షణా సంస్థలో శిక్షణ పొందేందుకు 80 మంది ఇంజనీర్లకు మించకుండానూ (ఎమ్. ఇ.) ప్రజారోగ్యంలో ఎమ్. ఎస్. సి. డిగ్రీ కోర్సులో శిక్షణ పొందేందుకు 15 మంది ఇంజనీర్లకు మించకుండానూ, (గిండీ, ఇంజనీరింగ్ కాలేజీలో), నెలకు రు. 150 చొప్పున పదినెలలు విద్యాసముపార్జన ఉపకార వేతనంగా ఇవ్వాలని సంకల్పించారు. ఇప్పటికే ఈ ఏడు శిక్షణలో చేరిన అభ్యర్థులు వారి శిక్షణలో చేరిన నేదీనుంచీ ఈ సహాయం పొందుతారు.

కలకత్తాలోని పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పథకాల శిక్షణా సంస్థలోనూ, రూర్కీ, గిండీలలోని ఇంజనీరింగ్ కళాశాలల్లోనూ మూడు సంవత్సరాలు శిక్షణ పొందేందుకు 150 మంది ఇంజనీర్లకు విద్యాసముపార్జన ఉపకార వేతనాలు ఇస్తారు. ఈ మూడు సంస్థలలోనూ మూడు నెలలు శిక్షణ పొందేందుకు 180 మంది ఇంజనీరింగ్ ఉద్యోగులకు కూడా విద్యాసముపార్జన ఉపకార వేతనాలు ఇస్తారు. వందమంది నీటిసరఫరా యంత్రాల ఆపరేటర్లకూ, 50 శానిటరీ ఇన్‌స్పెక్టర్లకూ కూడా ఈ సహాయం ఇస్తారు. ప్రాంతీయ కేంద్రాలలో వీరు శిక్షణ పొందుతారు. ఈ విద్యాసముపార్జన ఉపకార వేతనాల తోపాటు ఇతర ఖర్చులు కూడా ఇస్తారు.

OVERSEER COURSE
సూచికంగాను, పోస్టల్ ద్వారాను ఫుల్ టైం; పార్ట్ టైం తరగతులు ఏర్పాటు చేయబడినవి. ఎస్. ఎస్. ఎల్. సి. (ప్రాస్పెక్టస్‌ను తప్పినా) చేర్చుకొనబడతారు. తరగతులు 9-6-58 తేదీ నుండి ప్రారంభింపబడినవి. వెంటనే చేరండి. ఓవర్సీరుగా అర్హత సంపాదించి నెలకు రు. 100 ఆర్జించండి. అడ్మిషనులు జరుగుచున్నవి. అడ్మిషనులు ముగించేలోగా వెంటనే చేరండి.
For Particulars apply with three 8Naya Paise Stamps in English to:
T. N. RAJENDRAN, B. E., M. I. S. E., M. I. C. E. (U. S. A.). G. I. E. (Ind.), M. C., PRINCIPAL.
RAJENDRA TECHNICAL COLLEGE,
Enquiry Office: Purushotham Buildings 193, Mount Road, Madras-2.
College Premises 82, Roya pettah High Road, (Near Luz) Madras-4.
APIs

ఓవర్సీర్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
ఏటీ టెక్నికల్ కాలేజీ (ఆంధ్రలో ప్రప్రథమంగా-1951లో స్థాపించబడినది)
ఏలూరు రోడ్డు- విజయవాడ: ప్రారంభం - 11-6-58
అమరావతి రోడ్డు, గుంటూరు: ప్రారంభం - 28-5-58
ఇంటర్, (ప్రీయూనివర్సిటీ, S. S. L. C., H. S. C. Matric గాని, (ప్యాసయినా, తప్పినా) కాంపోజిట్ లెక్కలు ఉన్నా లేకపోయినా. స్వయంగా లేకపోస్టుద్వారా ప్రాక్టికల్స్‌తోసహా చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులై నవారు గవర్నమెంటులోను, ఇతరచోట్ల నెల 1 టికి రు. 106. నుండి క్రమేణా రు. 230 వరకు జీతము సంపాదించగలరు. మా కాలేజీ నుండి ప్యాస్ అయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగములలో నున్నారు.
కాంపోజిట్ లెక్కలు లేనివారికి ప్రత్యేకతరగతులు పెట్టబడును.
మెకానికల్ ఎలక్ట్రికల్, కంబైన్డు కోర్సు కూడ ఉన్నది.
ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారములకు రు. 1/- M. O. పంపుడు.
తాతినేని సూర్యనారాయణరావు, C. E., A, M. I. E., (Ind) ప్రిన్సిపాల్.

దుర్గా ఇంజనీరింగ్ కాలేజి
ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట - విజయవాడ-2.
ఓవర్‌సీర్ - డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
Inter. S. S. L. C., Matric తప్పినను, ప్యాసైనను కాంపోజిట్ మేథమేటిక్స్ అయినా కాకపోయినా పై కోర్సు చదువుటకు అర్హులు.
ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారము ఉచితము.
CH. VENKATESWARA RAO. L.S.E.
Principal & Proprietor:

ఓవర్‌సీర్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సులు
కాలేజి 27-6-58 వ ప్రారంభము.
సివిల్, మెకానికల్ & ఎలెక్ట్రికల్, లెటర్‌ప్రెస్ ప్రింటింగు గ్రూపులలో లోయరు హయ్యరు గ్రేడ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు, రేడియో సర్వీసింగ్‌లో, సిటీ & గిల్డ్స్ లండను పరీక్షలకు శిక్షణఇవ్వబడును. S. S. L. C. తప్పినా ప్యాసయినా, కాంపోజిట్ లెక్కలు లేకపోయినా చదువ వచ్చును. హాస్టలువసతి- ఆధునిక టెక్నికల్ లయిబ్రరి- వ్యక్తిగతమైన శ్రద్ధ,- ఎలక్ట్రికల్ శాఖకు పరీక్షా ఫలితములు- తప్పనిసరిగా ఉద్యోగములు ఇప్పించుట- మా ప్రత్యేకత. ఆడవారు కూడ చదువవచ్చును. ఆఫీసులలో పనిచేయుటకు కావలసిన తరగతులు. వారికి ప్రత్యేక ఏర్పాటులు చేయబడును.
ప్రాస్పెక్టసు అప్లికేషను ఫారములు ఖరీదు రు 1.00; పెలబస్ లతోకూడా పత్రములుగల కాలేజి కేలెండరు ఖరీదు 3.25 మనియార్డరుద్వారా పంపవచ్చును.
ఐ. జానకిరామయ్య. ప్రిన్సిపాల్.

ది మార్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
ఫోను: 337. గాంధినగరం - విజయవాడ-2 గ్రామ్స్ "మెస్కో"
Publicity Arts

గంటల పంచాంగం

శ్రీ విలంబనామ సం॥ జ్యేష్ఠ బ॥ దశమి 1958 సం॥ జూన్ 11 బుధవారం

బ॥ దశమి పూర్తి ఉ॥ భా॥ 9-2 వర్జ్యం 22-35 ల 24-23 కు.

బ॥ దశమి జూన్ 12 గురువారం సూ॥ దశమి 6-39 రేపటి 12-8 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒక్క రేయని యొవరించిన
పరశర యత్రియను తన మనంబున కగు దా
పొందుటకు వని సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విలంబనామ సం॥ జ్యేష్ఠ బ॥ దశమి
బుధవారం

పంజాబ్ నదీజలాల సమస్య

"పంజాబ్ నదీజలాల పంపకం కేవలం సాంకేతిక ఆర్థిక సమస్య. పాకిస్తాన్ ఈసమస్యను రాజకీయసమస్యగా మార్చి ప్రజల్లో భారతదేశంపై ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నది" ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రపంచబ్యాంకు అధ్యక్షునికి వ్రాసిన లేఖలో ఈ విధంగా వివరించారు. ఈ సమస్యను న్యాయంగా ఎవరికీ నష్టం, కష్టం కల్గనివిధంగా పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే వున్నది. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఇందు నిమిత్తం చేసిన ప్రతిపాదనలను భారత ప్రభుత్వం అంగీకరించినా పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించడంలేదు. కనుకనే ఆరు సంవత్సరాల నుంచి సంప్రతింపులు జరుగుచున్నప్పటికిన్నీ ఈ వ్యవహారం 1962 వ సంవత్సరంలో ఎలా వున్నదో 1958 వ సంవత్సరంలోనూ అలాగే వున్నది. తిరిగి లండనులో ప్రపంచబ్యాంకు ప్రతినిధులఅధ్వర్యాన సంప్రతింపులు ప్రారంభం కానున్నవి. ప్రపంచబ్యాంకు లోగడ చేసిన ప్రతిపాదనలను పాకిస్తాన్ ఇప్పుడు అంగీకరించినట్లు తెలుస్తున్నది. ఏ విధమైన అనుమానాలు, షరతులు లేకుండా పాకిస్తాన్ ప్రపంచ బ్యాంకు ప్రతిపాదనలను అంగీకరించితే ఈ సమస్య పరిష్కారమైనట్లే.

కాల్వల త్రవ్వకానికి అయ్యే ఖర్చును భారత ప్రభుత్వం భరిస్తుంది. ఈ విషయాన్ని ప్రపంచ బ్యాంకుకు పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వం ఇదివరకే స్పష్టం చేసింది. పాకిస్తాన్ భారతదేశ ప్రతిపాదనను అంగీకరించి కాల్వల త్రవ్వకానికి పూనుకొనివుంటే 1962 వ సంవత్సరం నాటికి భారతదేశంతోబాటు పాకిస్తాన్‌కూడా నదీజలాలను పూర్తిగా వినియోగించుకోగలదు. పాకిస్తాన్ నదీజలాలను వినియోగించుకోకలిగే వరకూ భారతదేశంజలాశయాలనిర్మాణం పూర్తి అయినప్పటికిన్నీ నీరును వినియోగించుకొనకుండా వుండడం సాధ్యంగాదు.

శ్రీ యస్. కే. పాటిల్ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగా వున్నప్పుడు పార్లమెంటులో ఈ విషయాన్నే స్పష్టంచేశారు. రానున్న నాల్గు సంవత్సరాల్లోనూ పాకిస్తాన్ ప్రభుత్వం నదీజలాలను వినియోగించుకొనడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవలసి వుంటుందని వారు హెచ్చరించారు. పాకిస్తాన్ ఇంతవరకూ అట్టి ఏర్పాట్లు చేయడానికి పూనుకోలేదు. కాగా భారతప్రభుత్వ నిర్ణయంపట్ల "ఆందోళన" తెల్పుతూ ప్రపంచబ్యాంకుకు వ్రాసుకున్నది. పాకిస్తాన్ ఈ విధంగా ఆందోళన చెందడానికి కారణంలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రపంచ బ్యాంకు అధ్యక్షునికి స్పష్టం చేశారు. 1962 లో జలాశయాల నిర్మాణం పూర్తి అయినప్పుడు పంజాబ్, రాజస్థాన్‌లు ఈ నీరును వినియోగించుకొనకుండా వుండడం సాధ్యంగాదు. పాకిస్తాన్‌ను తృప్తిపరచడానికి ఈ ప్రాంత ప్రజలు అనంతంగా కరువు కాటకాలను అనుభవించారు. ఈ విషయాన్ని ప్రపంచ బ్యాంకు, పాకిస్తాన్ గ్రహించడం అవసరం.

లెబనాన్‌కు టర్కీ మద్దతు

బీరూట్‌లో అల్లర్లు: ఏడుగురికి గాయాలు

బీరూట్, జూన్ 9: ప్రస్తుత కీలక పరిస్థితిని ఎదుర్కొనడంలో లెబనాన్‌కు తాము పూర్తి మద్దతు ఇస్తామని లెబనాన్ అధ్యక్షుడు చామూన్‌కు టర్కీ ప్రభుత్వం తెలియజేసిందని తెలుస్తోంది.

టర్కీలోని లెబనాన్ రాయబారి నిన్నరాత్రి అనుకోకుండా అంకారా నుండి బీరూట్‌కు వచ్చారు. ఈ యన వచ్చీరావడంతోనే అధ్యక్షుని కలిసికొన్నారు. తమ మద్దతును తెలియజేసే లేఖను ఈ రాయబారి ద్వారా టర్కీ ప్రభుత్వం పంపిందని అనుకొంటున్నారు.

ఈ నెల 28 వ తేదీన ఇరాక్ ప్రధాని నూరి-ఎస్-సయిద్ ఇక్కడకు వచ్చినప్పుడు, లెబనాన్‌లోని పరిస్థితిని గురించి శ్రీ చామూన్‌తో సంప్రదిస్తారు.

ఇక్కడ ఇంకా అల్లర్లు తగ్గలేదు. నేడు తిరిగి హింసాకాండ ప్రారంభమైంది. దీని ఫలితంగా కనీసం ఏడుగురు గాయపడ్డారు. 12 దుకాణాలు దెబ్బతిన్నాయి. ఈరోజు జరిగిన పేలుడులు చాలవరకు వ్యాపార ప్రాంతాలలో జరిగాయి.

లెబనాన్ ప్రభుత్వ విమానం పై తిరుగుబాటుదారులు కాల్పులు జరిపారు.

ఈజిప్టు సైనిక విమానాలు పదేపదే సరిహద్దులను దాటి తమ ప్రాంతంలో ప్రవేశిస్తున్నాయని సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు నిరసన తెలియజేయవలసిందని విదేశాంగశాఖను లెబనాన్ ప్రభుత్వం కోరింది.

సైకోసియాలో కొట్లాటలు

5 గురి మృతి

సైకోసియా, జూన్ 9: సైప్రెసులో ఉన్న టర్కీవారికీ, గ్రీకులకు గతవారం రోజులనుంచీ కొట్లాటలు జరిగిన తరువాత, మళ్ళీ ఈవేళ కొత్తగా కొట్లాటలు చెలరేగాయి.

గ్రీకులుండే ప్రాంతంలో టర్కీ దేశీయులయిన భార్యా భర్తలనెవరో తుపాకితో కాల్చారు. భార్య అటు పిమ్మట ఆస్పత్రిలో చనిపోయింది. ఈమె మృతితో గత శనివారం రాత్రి నించీ ఈ కొట్లాటలలో మొత్తం అయిదుగురు చనిపోయారు.

కొత్తగా కొట్లాటలు చెలరేగడంవల్ల తిరిగి కర్ఫ్యూ విధించామని అధికారులు ప్రకటించారు.

గ్రీకులకు టర్కీవారికిమధ్యన ఇంకా కొట్లాటలు బయలుదేరకుండా బ్రిటిషు సైనికులు ముఖ్యమైనసూచాల్లో కాపలా కాస్తున్నారు.

టర్కీవారు గ్రీకులపై చేసిన దానికి ప్రతిక్రియగా గ్రీకులు 8 రోజులపాటు సమ్మె జరపగలరని సైప్రెసులో ఉన్న గ్రీకు ప్రముఖులు వెల్లడించారు.

వెంటన్ లిమాసోల్‌లో అప్పుడే సమ్మె ప్రారంభమయింది. అక్కడి దుకాణాలన్నీ మూసివేశారు. కార్మికులు సమ్మెచేశారు. ఇంతవరకు ఇక్కడి పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది.

లిమాసోల్ లూ టర్కీ వారు నివసించే ప్రదేశాలన్నీ బ్రిటిషుసైనికులు కాపలాకాస్తున్నారు.

ఇటీవల జరిగిన కొట్లాటలవల మొత్తం 70 మందికి గాయాలు తగిలాయి.

సైకోసియాలో గ్రీకులకు, టర్కీవారికి మధ్యన చిన్న చిన్న కొట్లాటలు జరిగాయి.

బొంబాయి రేవు కార్మికుల సమ్మె

చట్టబద్ధం కాదని ప్రకటన

బొంబాయి, జూన్ 9: జూన్ 16వ తేదీ నుండి బొంబాయి డాక్, హార్బర్ కార్మికులు తలపెట్టిన సమ్మె చట్టబద్ధమైనదికాదని బొంబాయి డాక్ లేబర్ బోర్డు ప్రకటించింది. వీరు నేడు అత్యవసర సమావేశం జరిపి, ఈ ప్రకటన చేశారు. ఈ సమ్మెలో సుమారు పదివేలమంది పాల్గొంటున్నారు.

ముడివస్తువులదిగుమతికి అత్యధిక ప్రాముఖ్యం

భారతప్రభుత్వ నిర్ణయం: కేంద్రమంత్రి వివరణ

అలహాబాదు, జూన్ 9: విదేశీద్రవ్య సౌకర్యానికి లోబడి ముడివస్తువుల దిగుమతికి అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వాలని భారతప్రభుత్వం నిర్ణయించిందని కేంద్రప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమలశాఖల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారు.

తూర్పు ఉత్తర ప్రదేశ్ వాణిజ్యం పరిశ్రమల మండలి ఏర్పాటు చేసిన సన్మాన సభలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పై విధంగా చెప్పారు. ఇంకా ఇలా అన్నారు: "దేశంలోని వివిధ పరిశ్రమలకూ అవసరమైన ముడి వస్తువుల జాబితానూ పరిశ్రమలూ, వాణిజ్యంశాఖ తయారుచేస్తోంది. పదిరోజులలో ఆ జాబితా తయారవుతుంది. ఇతర వస్తువుల దిగుమతిని నిషేధించడం సాధ్యంకాదు. అయితే విదేశీ ద్రవ్య సౌకర్యాన్ని దృష్టిలో పెటుకుని, దేశ ఆర్థికాభివృద్ధి దెబ్బతినకుండా ఉండడానికి వీలుగా పరిశ్రమలకు అవసరమయ్యే ముడివస్తుల దిగుమతికి ప్రభుత్వం అత్యధిక ప్రాముఖ్యం ఇస్తుంది."

"పరిశ్రమల అభివృద్ధిమీదనే దేశ ఆర్థికాభ్యున్నతి ఆధారపడి ఉంటుంది. పరిశ్రమలను పెంపొందించితే ఎక్కువ వస్తువులను తయారు చేసుకోకలుగుతాం. ఎక్కువగా వృత్తి సౌకర్యాలు చూపించి ప్రజల కొనుగోలు శక్తిని ఎక్కువ చేయగలుగుతాం."

"ఉక్కు, ముడి ఇనుముతో సహా చాలా ముడివస్తువులు చాలినన్ని దేశంలో దొరకడంలేదు. విదేశీ ద్రవ్యం తగినంత లేనందున వీటిని పుష్కలంగా విదేశాల నుంచి దిగుమతి చేసుకోలేక పోతున్నాం. ఈ సమస్యను భారత ప్రభుత్వం ఇటీవల పరిశీలించింది. చాలా జాగ్రత్తగా పరిశీలించి, ముడి వస్తువుల దిగుమతికి అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది."

"పుష్కలంగా ముడివస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకోడంలో ప్రభుత్వానికి గల చిక్కులను గమనించవలసినదిగా పరిశ్రమల యజమానులను కోరుతున్నాను. ఏమైనా విదేశీ ద్రవ్యం స్థితిని బట్టి మీ అవసరాలకు సరిపోయే ముడివస్తువులను దిగుమతి చేయించడానికి ప్రభుత్వం యత్నిస్తుంది."

"ప్రభుత్వోద్యోగులు అప్పుడప్పుడు పారిశ్రామిక కేంద్రాలకు వెళ్ళి ఆయా పరిశ్రమల అవసరాలను తెలుసుకున్నంతే బాగుంటుంది.

పెళ్లికానుకలకు పొదుపు పత్రాలు

న్యూఢిల్లీ, జూన్ 8 పంచవర్ష ప్రణాళికకు దేశానికి ధనం అవసరమన్న సంగతి గ్రామ ప్రజలు గుర్తించిన సంగతి ఢిల్లీకి చేరువలోని ఘటోర్నీ అనే గ్రామంలోని ఉదంతాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈ గ్రామంలో యీ మధ్య రెండు పెళ్ళిళ్లు జరిగాయి. కన్యదాతలు కట్నాలకు బదులు వెయ్యేసి రూపాయల జాతీయ పొదుపు పత్రాలను కానుకగా యిచ్చారు. పండుగల సందర్భంలో గ్రామప్రజలు వగదు బహుమతులకు పదులు బహుమతుల కూపన్లు యిచ్చిన సందర్భాలు అనేకం తెలియవచ్చాయి. పెళ్లిళ్లు పుట్టినరోజు పండుగల సందర్భంలో బహూకరించడానికి రు 10 50 100 1000 రూపాయల బహుమతుల కూపనులు సేవింగ్స్ బ్యాంకు శాఖలు గల అన్ని పోస్టాఫీసులలోను లభ్యం కాగలవు. ఆ కూపనుల విలువను వాటిని జాతీయ పొదుపు సర్టిఫికెట్లకు మార్చుకోవచ్చును.

ఉద్యోగంలోంచి తొలగించిన సిబ్బంది

తిరిగి ఉపాధికల్పన

న్యూఢిల్లీ, జూన్ 9: దామోదర లోయ, హీరాకుడ్ నదీలోయ ప్రాజెక్టులలో పని చాలావరకూపూర్తికావడం మూలకంగా తీసివేసిన సిబ్బందికి తిరిగి మరొకచోట ఉద్యోగాలు చూపుతున్నారు.

ఈఏడాది ఏప్రిల్ నెలాఖరువరకూ దామోదరలోయలో పనిచేస్తూన్న 3525 మంది సిబ్బందిని ఉద్యోగంలో నుంచి తీసివేశారు. వారిలో 3226 మందికి తిరిగి ఉద్యోగాలు చూపారు. 87 గురు వారంగంటవారే ఉద్యోగాలు అక్కర లేదని వెళ్ళిపోయారు. తిరిగి, తిపాలా శాఖలోనూ, కోసీ ప్రాజెక్టులోనూ మరో 62 మందికి త్వరలోనే ఉద్యోగాలు దొరకనున్నాయి. ఇక 147 గురికి మాత్రమే ఉద్యోగాలు చూపవలసి వుంది.

ఈ ఏడాది జూన్ జూలైనెలలలో మరో 1268 మందిని ఉద్యోగంలోంచి తొలగిస్తారు. వీరికికూడా తిరిగి ఉద్యోగాలు చూపడానికి కేంద్రశాఖలు తగు చర్యలు తీసుకుంటున్నాయి.

బట్టల మిల్లుల సమస్యలు

పరిశీలనసంఘం నియామకం

న్యూఢిల్లీ, జూన్ 8: దేశంలో బట్టల మిల్లుల పరిశ్రమను ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి పరిశీలించడానికి కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ వారు శ్రీ డి.ఎస్. జోషీ (టెక్ సెయిల్ కమిషనర్) అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని వేశారు.

బట్టల మిల్లులో పరుకు పూరికే పేరుకుపోతుంది. ఎగుమతులు తగ్గాయి. అందువల యజమానులు ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. ఈ రకమైన అన్ని సమస్యలను గురించిన్నీ ఈ సంఘం పరిశీలిస్తుంది. ఈ కమిషనుకు తగిన తిరుగుళ్ళను మాచిస్తుంది.

దేశంలో ఉత్పత్తి ఖర్చులు వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా వుంటున్నాయి. ఉత్పత్తి పద్ధతులు గూడా ఒక విధంగా వుండటంలేదు. ఈ అన్ని విషయాలనుగూర్చి సంఘం పరిశీలిస్తుంది. పరిశ్రమను ఆధునికీకరించడంవల్ల వచ్చే పరిస్థితినిగూర్చిగూడా విచారణ చేస్తుంది. దేశానికి ఎంతవస్త్రం కావాలో, ఎగుమతులకు ఎంతకావాలో పరిశీలించి, తగునిర్ణయాలు చేస్తుంది.

ఈ సంఘంలో శ్రీ జోషీగాన్, ఈ క్రిందివారు సభ్యులుగా నియమితులైనారు. (1) డా॥ డి. జి. కార్వే; (2) శ్రీ ఎస్. మజుందార్ (3) శ్రీ కిన్నయ్య లాల్ మెహతా (4) శ్రీ పదంపత్ సంఘానియ; (5) శ్రీ కృష్ణరాజ్ ధాకర్సే (6) శ్రీ ఎస్. ఆర్. వాసవ్‌దా (7) శ్రీ ఆర్. వెంకటస్వామి నాయుడు (8) శ్రీ కె. ఆర్. అరవమతిన్ (కార్యదర్శి.)

సింహళ పార్లమెంటు మాజీ సభ్యునికి నిర్బంధం

కొలంబో, జూన్ 9: సింహళ పార్లమెంటు మాజీ సభ్యుడు, జాతికవిముక్తి పెరమున నాయకుడు అయిన శ్రీ కె. ఎం. పి. రాజరత్నేను నిన్న సాయంత్రం నుంచీ ఇంట్లో నిర్బంధించామని ప్రభుత్వప్రతినిధి ఒకరు ప్రకటించారు.

రెండువారాల క్రితం ద్వీపంలో సంభవించిన మతకలహాలను పురస్కరించుకుని, ప్రభుత్వం జాతికవిముక్తి పెరుమనను, తమిళ జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకునే ఫెడరల్ పక్షాన్ని నిషేధించింది. ఈ రెండవ పక్షానికి చెందిన 52 మంది సభ్యులను ఇంతకు పూర్వమే ఇళ్లలో నిర్బంధించటం జరిగింది.

ప్రణాళికల పట్ల శ్రీ భావే వైఖరి

గ్రామాలనుంచి కృషి ప్రారంభంకావాలని వివరణ

షోలాపూర్, జూన్ 8: ప్రణాళికలంటే ఆచార్య వినోబాభావేకు అయిష్టమేమీ లేదుకానీ, కేంద్రం అమలు జరిపించే ప్రణాళికలంటే ఆయనకు పరిపడదు. ప్రణాళికలు అవసరమని ప్రబోధించిన వారిలో ఆచార్య భావే ఒకరు. ఏ గ్రామానికి ఆ గ్రామం విడివిడిగా తన అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకోవాలని ఆచార్య భావే భావిస్తున్నారు. గ్రామాలన్నీ తమ సొంత అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసుకొని అమలు జరిపితే తప్ప రోజు రోజుకూ ఎక్కువవుతున్న క్లిష్టపరిస్థితులు పరిష్కారం కావని ఆచార్య భావే అంటున్నారు.

ప్రణాళికలలో ఆచార్య భావేకు నమ్మకం లేదని కొన్ని పత్రికలలో వెలువడిన విమర్శలకు సమాధానంగా ఆచార్య భావే సన్నిహితులలో ఒకరు నేడు ఈ ప్రకటన చేశారు. అందులో ఇట్లా ఉన్నది: "పట్టణాల నుంచి గ్రామాలకు కాక గ్రామాలనుంచి పట్టణాలకు విస్తరించే ప్రణాళికలలో ఆచార్య భావేకు గట్టినమ్మకం ఉన్నది. అసమగ్ర వివరాలు ఆధారంగా దేశంలోని అయిదు లక్షల గ్రామాల ప్రణాళికలను ఢిల్లీ తయారుచేయ్యరాదు. అట్లా తయారు చెయ్యడం సాధ్యంకాదు కూడా."

"తన అభివృద్ధి పనుల ప్రణాళికలను ఏ గ్రామానికి.అ గ్రామం తయారుచేసుకునేటంతగా ప్రణాళికలదృష్టి గ్రామాలకు అలవడాలి. ఈ విధంగా గ్రామాలు ముందుకువచ్చి కృషిచేస్తేనే మనకు మంచి భవిష్యత్తు ఉంటుంది. స్వయం సంపూర్ణత అంటే దేశ ఆర్థికవ్యవస్థనుంచి గ్రామాలు దూరంగా ఉండాలని గానీ, విదేశాల సహాయం తీసుకోరాదని గానీ అర్థంకాదు. ఇతరులెవరో దుర్దేశికాక, సొంతంగా తయారుచేసుకునే ప్రణాళికలను అమలుజరిపే కృషిలో గ్రామాలు తమ వస్తుసంపదతమ మనుషులమీదనే ఆధారపడడం స్వయం సంపూర్ణతకు అర్థం. విదేశాలనుంచి వచ్చే ఆర్థిక సహాయంపై ప్రస్తుత ప్రణాళిక ప్రధానంగా ఆధారపడి ఉన్నది. ఫలితం విపరీతంగా పెరిగిపోతుంది. వుండాలంటే యుద్ధప్రమాదం ముంచుకురాకుండా ఉండాలంటే గ్రామాలు తమ అభివృద్ధి ప్రణాళికలను అమలు జరిపే కృషిలో తమ వస్తుసంపదా, తమ మనుషులమీదనే ఆధారపడడం అవసరం."

బాలలలో పొదుపరితనం

ఇండోర్‌లో పోటీలు

న్యూఢిల్లీ, జూన్ 8: బాలలకు పొదుపరితనాన్ని అలవాటు చేసేందుకు ఇండోర్ నగరవాసులు వివిధ విద్యాసంస్థల మధ్య ఒక పోటీని ఏర్పాటు చేశారు.

ఎక్కువ మొత్తాన్ని నిలవచేయగలిగిన ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు కప్పులు బహూకరించేందుకు గాను ఏడు గురు వ్యక్తులు కలిసి రూ 1406 మొత్తాన్ని ఇండోర్ పొదుపు ఉద్యమ సలహా సంఘానికి బహూకరించారు.

అలాగే ఇండోర్‌లోని ఉన్నత పాఠశాలా విద్యార్థులలో పొదుపరితనాన్ని పెంపొందించేందుకు పోటీ నిర్వహిస్తారు. ప్రజలు విశాలంగా ఇచ్చిన సొమ్ము యీ పోటీకి మూడు షీల్డులు కొన్నారు.

దేశమంతటా ఒకేరకం విద్యాసంస్థలు అవసరం

కేంద్ర ఆర్థికమంత్రి విజ్ఞప్తి

నైనిటాల్, జూన్ 9: దేశంలోని విద్యాబోధన సంస్థలన్నింటిలోనూ ఒకేఒక రకం పద్ధతులు ఉండటంఅవసరమనీ, ప్రభుత్వ నిర్వహణలోని పాఠశాలల్లో విద్య నేర్పేవారు, ఇతర సంస్థలలో విద్య నేర్పేవారికంటే అధికులమనే భావంతో వ్యవహరించరాదనీ కేంద్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

ఇతరులకంటే అధికులమనే భావం విద్యార్థులలో పెంపొందకుండా ఉంచేట్లు చూడవలసిన బాధ్యత విద్యాసంస్థలకు నిర్వహించే వారిపై కలదని ఇక్కడి బిర్లా విద్యామందిరం వ్యవస్థాపక దినోత్సవసభకు అధ్యక్షతవహించిన శ్రీ దేశాయ్ అన్నారు. దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి పండిత గోవింద వల్లభపంత్, విద్యాశాఖమంత్రి డా॥ కె. ఎల్. మాలీకూడా సభకు వచ్చారు.

శ్రీ దేశాయ్ ఇట్లా చెప్పారు: "విద్యాబోధన సంస్థలలో విదేశాల సంస్కృతినీ, విదేశాల పద్ధతులనూ దిగుమతి చెయ్యడంఅనేది మన దేశసంస్కృతికి విరుద్ధం. ఇతరదేశాల సంస్కృతి కంటే మనదేశ సంస్కృతి గొప్పదనడం నా ఉద్దేశం కాదు. భారతదేశంలోని మనం మన జీవన విధానానికి అనుగుణంగా మాత్రమే వ్యవహరించాలి."

"పబ్లిక్ పాఠశాలలో చాలా ప్రయోజనాలుంటవని అంగీకరిస్తాను. కానీ, మన దేశం పేదదికదా? ఎంతమంది తమ పిల్లలను పబ్లిక్ పాఠశాలలకు పంపించ కలుగుతారూ? జపాన్‌లో పబ్లిక్ పాఠశాలలు అనేవేమీ అసలు లేనేలేవు. ఆ దేశంలోని పాఠశాలలన్నీ ఒక ఒక పద్ధతిలో ఉంటవి. పేదవారూ, భాగ్యవంతులూ అనే వివక్షతేమీ లేకుండా అన్ని పాఠశాలలోనూ, అందరూచేరి విద్య నేర్చుకోవచ్చు ఆదేశంలో".

"పేదవారూ, భాగ్యవంతులూ అనే వివక్షతేమీ లేకుండా అన్ని దశలలోనూ వివిధ తరగతుల విద్యార్థులకూ విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉంచేట్లు చెయ్యడం అవసరం."

సభికులకు ఉత్తర ప్రదేశ్ విద్యామంత్రి శ్రీ త్రిపాఠీ స్వాగతం చెప్పారు. పబ్లిక్ పాఠశాలల్లో విద్యాబోధన సందర్భంలో ఒక కొత్త ప్రయోగం ఈ విద్యామందిరంలో జరుగుతుందని ఆయన వివరించారు. భారతీయ సంప్రదాయాను గుణంగా, ఇంగ్లీషు పాఠశాలల పద్ధతులలో ఈ పాఠశాలను నిర్వహిస్తున్నారనీ, దేశ వసరాలను దృష్టిలో పెటుకుని ఇక్కడి విద్యను బోధిస్తున్నారనీ శ్రీ త్రిపాఠీ చెప్పారు.

రాజస్థాన్‌లో కాలవల యేర్పాట్లు

ప్రపంచ బ్యాంకుకు భారత ప్రభుత్వం వినతి

న్యూఢిల్లీ, జూన్ 9: రాజస్థాన్‌లో మాలుగువ, సిర్ హింద్ కాలువలు 1962 నాటికి తయారవుతవి. తనకు కావలసిన యేర్పాట్లను తానే పాకిస్తాన్ అప్పటికి పూర్తి చేసుకోవాలి" అని ప్రపంచ బ్యాంకుకు భారతప్రభుత్వం మళ్లీ ఒకసారి చెప్పినట్లు ఇవ్వాళ ఇక్కడ తెలిసింది.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీయూజిన్ బ్లాక్ వ్రాసిన జాబులో ప్రధాని నెహ్రూ పైన వివరించినసంగతిని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ అంశంపై భారతపార్లమెంటులో జరిగిన ప్రకటనలపై తనకు కలిగినభిప్రాయాలనూ, తన ఆక్షేపణలనూ ప్రపంచ బ్యాంకుకు పాకిస్తాన్ వ్రాయగా, దానిపై ఆయా సంగతులను వివరిస్తూ భారతప్రధానికి ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు ఒకజాబు వ్రాశారట. దానికి సమాధానంగా ఈ జాబును ప్రధాని శ్రీ నెహ్రూ వ్రాశారని తెలుపొంది. 1962 నాటికి రాజస్థాన్ కాలవద్వారా నీరు సప్లయి చేయడం ప్రారంభించాలని ఆగడువు తరువాతి భారతదేశం వేచి ఉండడానికి వీలులేదనీ భారత పార్లమెంటు ఇదివరకటి నీటిపారుదల సౌకర్యాలూ, విద్యుచ్ఛక్తి శాఖాలమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అనేకసార్లు స్పష్టంగా ప్రకటించారు. భారతదేశంలో ఆ కాలవ ప్రాంతంలోని రైతులు నీటి ఎద్దడిచేత నానా అగచాటూ పడుతున్నారనీ, ఆహారధాన్యాల కొరత సమస్యపరిష్కరించడానికి వీలుగా తన దేశంలో ఆహారధాన్యాలను ఇంకా ఎక్కువ పండించేందుకు భారతి ప్రభుత్వం యత్నించాలనీ, కాలవ నీటిసమస్యపై ప్రపంచ బ్యాంకు అధ్యర్యాన చాలా కాలంగా జరుగుతున్న సమాలోచనలసంగతిని ప్రస్తావించి పైభాగాన శ్రీ పాటిల్ ప్రకటించారు. పంజాబు, రాజస్థాన్‌లకు నిళ్ళు సప్లయి చేసే భాక్రాడామ్, రాజస్థాన్, సిర్ హింద్ కాలవలు 1962 నాటికి సిద్ధం అవుతవనీ, వాటిని ప్రారంభించే సందర్భంలో కాలయాపనచేయడం సమంజసం కాదనీ శ్రీ పాటిల్ ఆయా సందర్భాలలో వివరించారు. 50 లక్షల ఎకరాలకు అడుగు నీళ్ళు సప్లయిచేసే కాలవలను పాకిస్తాన్ ఇదివరకే నిర్మించిందనీ, మిగతా యాభైలక్షల ఎకరాలకు అడుగు నీళ్ళు సప్లయిచేసే ఎర్పాట్లను పాకిస్తాన్ పూర్తిచేయవలసి ఉన్నదని కూడా శ్రీ పాటిల్ విశదం చేశారు.

ఈ కాలవల నీళ్ళ పంపిణీ సమస్యపై ప్రపంచ బ్యాంకు అధ్యర్యాన 1962 నుంచీ సంప్రదింపులు జరుగుతున్నవి. ఈ వివాదం పరిష్కారానికి ప్రపంచ బ్యాంకు చేసిన ప్రతిపాదనలను భారత ప్రభుత్వం ఆమోదించింది కానీ పాకిస్తాన్ అంగీకరించ లేదు. అయితే ప్రపంచబ్యాంకు ప్రతిపాదనలను పాకిస్తాన్ ఆమోదించిందని కరాచీనుంచి ఇటీవల వార్తలు వచ్చినవి. యీ సమస్యపై పాకిస్తాన్ చేసిన సూచనలను లండన్ సంప్రదింపులలో చర్చిస్తారని కూడా ఈ వార్తలు తెలుపుతున్నవి. మరి ప్రపంచబ్యాంకు ప్రతిపాదనలను నిజంగా పాకిస్థాన్ ఆమోదించిందో లేక, అంగీకరించామని అంటూనే కొత్తచిక్కులేవైనా లేవనెత్తేస్తున్నదో తెలియదు. ప్రపంచబ్యాంకు ప్రతిపాదనల ప్రకారం కావలసిన నీళ్ళ మార్పిడి పంట కాలవల నిర్మాణం ఖర్చును పాకిస్తాన్‌కు ఇవ్వడానికి భారత ప్రభుత్వం ఒప్పుకున్నది.

ఖచ్చితంగా 1962 నాటికి ఈ కాలవల నిర్మాణం పూర్తికావాలని భారత దేశం గడువు నిర్ణయించటంవల్ల పాకిస్తాన్ పడుతున్న ఆటంకాలను భారత ప్రధాని దృష్టికి ప్రపంచబ్యాంకు తీసుకు వచ్చినట్లు తెలుస్తున్నది.

ఇదివరకు అనేకసార్లు తాను చెప్పినట్లు, పార్లమెంటులో శ్రీ పాటిల్ చేసిన ప్రకటనలు శ్రీ ముఖాల వంటివని అనుకోరాదనీ, అవి కేవలం ప్రభుత్వ కార్యవిధానాలను విశదంచేసే ప్రకటనలు మాత్రమేనని తన సమాధానంలో శ్రీ నెహ్రూ వివరించారట. ఇప్పటి మాదిరిగానే పాకిస్తాన్ ఇకముందుకూడా ఈ సంప్రదింపులను అట్లా అట్లా లాగుతూ, పరిష్కారం కుదరకుండా చేస్తే 1962 లో భారతదేశం తన కాలవలనూ డామ్‌లనూ పూర్తి చేసుకుంటే పాకిస్తాన్ చాలా ఇబ్బంది పడవలసివస్తుంది కనుక ఇప్పటినుంచే పాకిస్తాన్ తగినఏర్పాట్లు చేసుకోడం సముచితమనిమాత్రమే శ్రీ పాటిల్ ప్రకటనల అర్థం. మొత్తం ఈ సమస్యపట పాకిస్తాన్ వైఖరిని, ఈ సమస్య ఇంతకాలంగా పరిష్కారంకాకుండా ఉండడానికి కారణమైన పాకిస్తాన్ విముఖ భావాన్ని శ్రీ నెహ్రూ చాలా విమర్శనాత్మకంగా చూచారని తెలుస్తోంది. కేవలం ఆర్థికమూ, సాంకేతికమూ అయిన సమస్యను, భారతదేశం పట్ల విద్వేషాన్ని పెంపొందించేందుకని రాజకీయ సమస్యగా చిత్రించేందుకు పాకిస్తాన్ చేస్తున్న యత్నాలను కూడా శ్రీ నెహ్రూ విమర్శించారట.

ఐసెన్‌హోవర్‌తో మాక్మిలన్ గోష్ఠి

రెండున్నర గంటలపాటు దీర్ఘ సంభాషణ

వాషింగన్, జూన్ 9: అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు రెండున్నర గంటలపాటు సంప్రదింపులు జరిపారు. తాము ప్రతివిషయాన్ని చర్చించినట్లు ఈ గోష్ఠి అనంతరం మాక్మిలన్ తెలిపారు.

ఏమైనా ఒప్పందాలు కుదిరాయా అన్న ప్రశ్నకు సమాధానంగా ఇవి కేవలం సాధారణ సంప్రదింపులే అన్నారు.

ప్రస్తుతం పాశ్చాత్యరాజ్యాలు ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యల నిన్నటినీ వీరు చర్చించారని అనుకొంటున్నారు. అమెరికా విదేశాంగమంత్రి డలెస్, అమెరికాలోని బ్రిటిషు రాయబారి హెరాల్డ్ కాప్లీయా కూడా పాలొన్నారు.

శనివారంనాడు మాక్మిలన్ వాషింగ్టన్‌కు వచ్చిన అనంతరం అధ్యక్షునితో మొదటి జరిపినగోష్ఠి ఇదే. ఫ్రాన్సు, ఉత్తర ఆఫ్రికాలలోని పరిస్థితులను, అధినాయక సమావేశం ఏర్పాటు, అమెరికాకు రష్యాలేఖ మొదలైన విషయాలను వీరు పరిశీలించారని తెలుస్తోంది.

యుగోస్లావియా ఈజిప్టుల వాణిజ్యం

కైరో, జూన్ 9: కిందటి సంవత్సరం ఈజిప్టుతో యుగోస్లావియా 80 లక్షల ఈజిప్టుల పౌండ్ల వాణిజ్యం చేసింది. ఇక రెండు సంవత్సరాలలో ఈ వాణిజ్యాన్ని 1 కోటీ 60 లక్షల ఈజిప్టు పౌండ్లకు పెంపొందించగలనని యుగోస్లావియా భావిస్తోంది.

ఈజిప్టు పత్తిన

రామదాసు కో-ఆపరేటివ్ ట్రయినింగు ఇన్స్టిట్యూట్ లిమిటెడ్, రాజమండ్రి.

కో-ఆపరేటివ్ సూపరువైజర్లు శిక్షణ తరగతులు 2-7-58 నుండి ప్రారంభమగును. ఒక రూపాయి మనియార్డరు ద్వారా పంపినవారికి దరఖాస్తుఫారము ఇతర వివరములు పంపబడును. దరఖాస్తు ఫారములు పూర్తిచేసి 30-6-58 తేదీలోపల అందేటట్లు పంపవలెను.

ప్రిన్సిపాలు.

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠము, కొవ్వూరు, (ప. గో.)

శ్రీ మువులేటి సోమరాజ సంస్కృత పాఠశాలలో 1-7-58 నుండి పనిచేయుటకు (1) లెక్కలు ప్రధానముగాగల బి. ఏ. బి. ఇడి. (2) వ్యాకరణ విద్యాప్రవీణులైన పండితులు కావలెను. దరఖాస్తులు 15-6-58 లోగా కరెస్పాండెంటుపేర పంపుడు. ఒక ప్రతిని ఓరియంటల్ స్కూల్సు ఇన్‌స్పెక్టరు గాంధీనగరం, కొకినాడవారికికూడ పంపవలెను.

కే. వెం. నృ. అప్పారావు, కరెస్పాండెంటు.

టెండరు నోటీసు

ది శిరిపురం కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి, లిమిటెడ్, శిరిపురం-సత్తెనపల్లితాలూకా-గుంటూరుజిల్లా.

యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు 30-6-58 వ తేది సాయింతరం 5 గంటల లోపుగా శిరిపురం రైలుస్టేషన్‌వద్దనున్న సొసైటి ఫాక్టరీ ఆఫీసులో దాఖలు చేయవలెను. యితర వివరములకు పై ఆఫీసులో తెలుసుకొనవలెను. 5-7-58 టెండరు పరిశీలించి ఖాయము చేయబడును.

(1) పై సంఘము శాఖలకు పై ఫాక్టరీ ప్రక్కనవున్న ఖాళీ స్థలములో సిమెంటు రేకుల పైకప్పుతో గోడౌన్‌లు కట్టుట-ఎస్టిమేటు-మొత్తం రు 30,000/- కు తక్కువకు రు 3000/-

ప్రకటన:-ధరావతు సొమ్ము యీ సొసైటి శాఖలకు గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి గుంటూరు బ్రాంచిలో వున్న నెం. 1 రు. కరెంటు అకౌంటులో జమకట్టి సదరు బ్యాంకి చలానా టెండరులో దాఖలు చేయవలెను.

శిరిపురం, 5-6-58. } మేదరమెట్ల రోశయ్య, ప్రెసిడెంటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ

గృహశాస్త్ర శిక్షణ కళాశాల, సైఫాబాద్, హైదరాబాద్

ప్రవేశము

హైదరాబాద్, సైఫాబాద్‌లోని గృహశాస్త్ర శిక్షణ కళాశాలలో ప్రస్తుత సంవత్సర తరగతిలో చెయిటైశాస్త్రం.యస్.సి. లేక తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థినులవద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ప్రథమ, ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణులైన విద్యార్థినులకూ, సాధారణ శాస్త్రం, ఇంగ్లీషు, గృహశాస్త్రం విషయాలలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థినులకూ ప్రాధాన్యత యివ్వబడును.

దరఖాస్తులు నిర్ణీతఫారములో వుండవలెను. కళాశాల కార్యాలయమునుండి దరఖాస్తులు పొందవచ్చును. దరఖాస్తులు 1958 జూన్. 18 వ తేదీకి మించకుండా ప్రిన్సిపాలుగారికి అందవలెను. పరీక్ష తేదీ అవంతరం వచ్చిన దరఖాస్తులు పరిశీలించబడవు.

ప్రతి దరఖాస్తుతో పాటు, దిగువ పేర్కొన్న పత్రములు వగైరా జతపరచవలెను.

1. ఆరురూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు-కళాశాలలో చేర్చుకోనియెడల, యిది నుదరా యివ్వబడుతుంది.
2. విద్యాయోగ్యతల సర్టిఫికెట్లు.
3. నిర్ణీతఫారములో,ఆరోగ్యసర్టిఫికెట్టు.
4. హెచ్.యస్.సి. లేక తత్సమాన పరీక్షలలో గడించిన మార్కుల వివరాలు పరిశీలించి చేయబడిన జాబితా.
5. అభ్యర్థిని లోగడ చదివిన పాఠశాల లేక కళాశాల ప్రిన్సిపాలు వద్దనుండి నడవడి.
6. దరఖాస్తు ఫారముల కొరకు వ్రాతమూలకముగా చేసే అభ్యర్థనతో పాటు 15 న.పై. పోస్టు బిళ్ళ లంటించిన, పాంత చిరునామాగల కవరు పంపుకోవలెను. రొఖ్కరూపంలో ఒక రూపాయి లేక పోస్టు ద్వారా రు.1.25లు చెల్లించి యీ కళాశాల ప్రాస్పెక్టస్‌ను ప్రిన్సిపాలువద్దనుండి పొందవచ్చును.

కళాశాలలో చేర్చుకునే ముందు అభ్యర్థినీ లందరూ 1958 జూన్, 23, 24 తేదీలలో ఉదయం 10 గంటలకు, యింటర్వ్యూకొరకు కళాశాలకు రావలసి వుంటుంది.

(సం) మిసెస్ పి. సారథి, ప్రిన్సిపాల్.

ఆస్పత్రికి ఎక్స్-రే యంత్రాలు

ఒంగోలు, జూన్ 8: జిల్లా వైద్య ఉద్యోగి శ్రీ ఆర్. ఆర్. రెడ్డి ప్రభుత్వాస్పత్రిని సందర్శించి ఎక్స్‌రే యంత్రం అమర్చుకు వీలయిన స్థలం నిర్ణయించారు. గుంటూరు ఆస్పత్రిలో అదనంగాఉన్న ఎక్స్‌రే యంత్రాన్ని ఇక్కడకు మార్చవలసిందిగా వైద్యశాఖ డైరెక్టరు ఆదేశించి ఉన్నారు. సివిల్ అసిస్టంటు సర్జన్ శ్రీ టి. అచ్యుతరావు స్వాగతమిచ్చి ఆస్పత్రిలోని వివిధ శాఖలు చూపించారు.

